# సోషల్ లో సెంట్‌పర్సంట్ సాధ్యమే!

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్నాయి, ఇప్పటికే ప్రిపరేషన్ పూర్తిచేసి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించాలని సిద్ధమైన విద్యార్థులు కొందరైతే, ఇప్పుడే పుస్తకం తీయడం మొదలు పెట్టి ఎలాగైనా పరీక్ష గట్టెక్కాలనే విద్యార్థులు కొందరు. సోషల్ లో పూర్తి మార్కులు సాధించడానికి ఎలా ప్రిపేర్ అవ్వాలి. సులభంగా పాస్ మార్కులు సాధించడం ఎలా, మ్యాప్ పాయింటింగ్ ఎలా చేయాలి. ఏ విభాగాలు ముందర ప్రిపేరవ్వాలి, ఆయా విభాగాల్లో ముఖ్యమైన పాఠ్యాంశాలు... ఇలా ఎన్నో అంశాలను కవర్ చేస్తూ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించడానికి రూపొందించిన ప్రిపరేషన్ ప్లాన్ మీకోసం....

**సోషల్( సాంఘీక శాస్త్రం)**

సమాధానాల్ని సూటిగా రాయడం ద్వారా పూర్తి మార్కులు పొందే అవకాశం ఉన్న విభాగాల్లోసాంఘీక శాస్త్రం ఒకటి. ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. మొదటి పేపర్లో చరిత్ర-పౌరశాస్త్రాలు , రెండో పేపర్లో భూగోళ - అర్థ శాస్త్రాలు ఉంటాయి. సరైన విధంగా ప్రిపేరయితే ఈ పేపర్లలో అత్యుత్తమ మార్కులు సాధించడం చాలా సులభం.

**పరీక్షపత్రాల్లో మార్కులను విభజనః**

**పేపర్-1**

ఇందులో జాగ్రఫీ(భూగోళ శాస్త్రం), ఎకనామిక్స్(అర్థశాస్త్రం) ఉంటాయి . వీటికి కేటాయించిన మార్కులు 50. పరీక్షాపత్రంలో మార్కుల్ని విభజించే తీరు పరిశీలిస్తే......

రాత పరీక్ష- 30 మార్కులు

మ్యాప్ పాయింటింగ్-5 మార్కులు

బిట్ పేపర్- 15 మార్కులు.

**పేపర్-2**

ఇందులో చరిత్ర, పౌరశాస్త్రాలు ఉంటాయి. వీటికి కేటాయించిన మార్కులు 50. పరీక్షాపత్రంలో మార్కుల్ని విభజించే తీరు పరిశీలిస్తే......

రాత పరీక్ష- 30 మార్కులు

మ్యాప్ పాయింటింగ్-5 మార్కులు

బిట్ పేపర్- 15 మార్కులు.

రాత పరీక్షలో మూడు రకాల ప్రశ్నల్ని అడుగుతారు అవి 1, 2,4 మార్కుల ప్రశ్నలు. పేపర్-1, పేపర్-2 ల్లో అడిగే ప్రశ్నల సంఖ్య ఒకే విధంగా ఉంటుంది. అంటే పేపర్-1 లో భూగోళ, అర్ధ శాస్త్రాల నుంచి వచ్చే ప్రశ్నలు ఏ విధంగా సమానంగా ఉంటాయో, అదే విధంగా పేపర్-2 చరిత్ర-పౌరశాస్త్రాల నుంచి వచ్చే ప్రశ్నలు సమానంగా ఉంటాయి.

**పేపర్- 1లో వచ్చే సరళిః**

1 మార్కుల ప్రశ్నలు మొత్తం 6,అందులో భూగోళ శాస్త్రం నుంచి 3, అర్ధ శాస్త్రం నుంచి 3 వస్తాయి.

2 మార్కుల ప్రశ్నలు మొత్తం 8,అందులో భూగోళ శాస్త్రం నుంచి 4, అర్ధ శాస్త్రం నుంచి 4 వస్తాయి.

4 మార్కుల ప్రశ్నలు మొత్తం 8,అందులో భూగోళ శాస్త్రం నుంచి 4, అర్ధ శాస్త్రం నుంచి 4 వస్తాయి.

**పేపర్- 2 లో ప్రశ్నల సరళిః**

1 మార్కు ప్రశ్నలు మొత్తం 6,అందులో చరిత్ర నుంచి 3, పౌర శాస్త్రం నుంచి 3 వస్తాయి.

2 మార్కుల ప్రశ్నలు మొత్తం 8,అందులో చరిత్ర నుంచి 4, పౌర శాస్త్రం నుంచి 4 వస్తాయి.

4 మార్కుల ప్రశ్నలు మొత్తం 8,అందులో చరిత్ర నుంచి 4, పౌర శాస్త్రం నుంచి 4 వస్తాయి.

పేపర్ 1,2 ల్లో వచ్చే 2,4 మార్కుల ప్రశ్నలకు ఇంటర్నల్ ఛాయిస్ ఉంటుంది. విద్యార్థులు అది గమనించి సమాధానాలు రాయాల్సి ఉంటుంది.
కింది పట్టిక పరీక్షల్లో వచ్చే ప్రశ్నల సరళిని విద్యార్థులు అర్థం చేసుకునేందుకు ఉపకరిస్తుంది.

| ప్రశ్నల టైపు | ఇచ్చే ప్రశ్నలు | రాయాల్సినవి | మార్కుల విలువ |
|---|---|---|---|
| 1మార్కు | 6 | 4 | 4 |
| 2 మార్కులు | 8 | 5 | 10 |
| 4 మార్కులు | 8 | 4 | 16 |

**తక్కువ సమయంలో అత్యుత్తమ మార్కులు సాధించాలంటే!**

**పేపర్-1ః**

1) అర్ధ శాస్త్రంలోని అన్ని పాఠాలను క్షుణ్ణంగా అభ్యసనం చేయాలి
2) భూగోళ శాస్త్రంలో వ్యవసాయం, నీటి పారుదల అంశాల్ని బాగా చదవాలి
3) ఆంధ్రప్రదేశ్ లోని జిల్లాలు, భారత దేశంలోని రాష్ట్రాలు, రాష్ట్రాల రాజధానులు మొదలైనవి జాగ్రత్తగా గుర్తుంచుకోవాలి.
4) పాత ప్రశ్నాపత్రాల్ని పరిశీలించడం, బిట్ బ్యాంక్‌ల్ని సాధన చేయడం ద్వారా ప్రశ్నల సరళి అర్థం

అవుతుంది. చాలా సందర్భాల్లో పాత ప్రశ్నాపత్రాల్లోని ప్రశ్నలు యథాతథంగా వస్తున్నాయి.

**పేపర్-2:**

1) పౌరశాస్త్రాన్ని క్షుణ్నంగా చదవడం వల్ల సగం మార్కులు సులభంగా సంపాదించడానికి అవకాశం ఉంటుంది. చరిత్రతో పోలిస్తే పౌరశాస్త్రంలో ఉన్న పాఠ్యాంశాలు తక్కువ.
2) పౌరశాస్త్రంలో భారతదేశం-ఐక్యరాజ్యసమితి -ప్రపంచ సమస్యలు, భారతీయ ప్రజాస్వామ్యం, దేశం ఎదుర్కొంటున్న సవాళ్లు...జాతిగా భారత్, రవాణా విద్య పాఠాలు ముఖ్యమైనవి మొదట వీటిని చదివి మిగిలిన వాటిని తర్వాత చదవాలి
3) చరిత్రకు సంబంధించి భారతదేశంలో స్వాతంత్రోద్యమం, భారతదేశ సాంస్కృతిక వారసత్వం పాఠ్యాంశాల్ని క్షుణ్నంగా చదవాలి.
4) ప్రపంచ చరిత్ర పై ఎక్కువ దృష్టిపెట్టి సంవత్సరాలు గుర్తుపెట్టుకుంటే ఎక్కువ మార్కులు సాధించడం సాధ్యమవుతుంది.

**మ్యాప్ పాయింటింగ్:**

విద్యార్థులు పూర్తి మార్కులు సాధించేందుకు అవకాశం ఉన్న అంశం మ్యాప్ పాయింటింగ్. పేపర్-1లో 5మార్కులకు,పేపర్-2 లో 5మార్కులకు మ్యాప్ పాయింటింగ్ ఉంటుంది. పేపర్-1 భారతదేశానికి భారతదేశంలోని రాష్ట్రాలు, ఆయా రాష్ట్రాల రాజధానులు, నదులు, సముద్రాలు ముఖ్యమైన ఓడరేవులు,ప్రముఖ పరిశ్రమలున్న పట్టణాలు మొదలైనవి గుర్తించమంటారు.

పేపర్-2లో ప్రపంచ దేశాల్ని, ఖండాల్ని , వివిధ సముద్రాల్ని, దీవుల్ని గుర్తించమంటారు. విద్యార్థులు వీటిపై సరిగ్గా అవగాహన పెంచుకొంటే పూర్తి మార్కులు సంపాదించడం సులభం. ఇందుకోసం ఈ వెబ్‌సైట్లో ఉంచిన మ్యాప్ పాయింట్లను పరిశీలించడం లాభిస్తుంది.

**బిట్ పేపరు:**

బిట్ పేపర్ మొత్తం 15 మార్కులకు ఉంటుంది. ఇందులో మూడురకాల ప్రశ్నలు ఉంటాయి. అవి ఆబ్జెక్టివ్‌టైప్(సమాధానాల్ని గుర్తించేవిధం), ఖాళీలను పూరించడం, జతపరచడం. ప్రతీ బిట్‌కు 1/2 మార్కు చొప్పున మొత్తం 30 బిట్లను పూర్తిచేయాల్సి ఉంటుంది. ఇందులో ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలు 10, ఖాళీలను పూరించే ప్రశ్నలు 10, జతపరిచే ప్రశ్నలు పది. వెబ్‌సైట్లో పొందుపరచిన బిట్‌బ్యాంకును క్షుణ్నంగా సాధన చేస్తే పూర్తి మార్కులు సొంతమవుతాయి.

ఈ అంశాల్ని పాటిస్తే తక్కువ సమయంలోనే 100కి 100 మార్కులు సులువుగా సాధించవచ్చు.

**పాస్ మార్కులు సాధించడం ఇలా...**

1) పాస్‌మార్కులు సాధించడానికి తక్కువ సిలబస్ ఉండి ఎక్కువ మార్కులు వచ్చే అంశాల్ని ఎన్నుకొని వాటిని క్షుణ్నంగా చదవాలి. పౌర శాస్త్రం, అర్థ శాస్త్రాల్లో చరిత్ర, భూగోళ శాస్త్రాలతో పోలిస్తే సిలబస్ తక్కువ , ఈ రెండు విభాగాలు చదివితే ప్రశ్నల విభాగం నుంచి 50 మార్కులు సులభ ంగా సంపాదించవచ్చు.

2) భూగోళ శాస్త్రంలో వ్యవసాయం, నీటి పారుదల అంశాల్ని బాగా చదవాలి.

3) చరిత్రకు సంబంధించి భారతదేశంలో స్వాతంత్రోద్యమం, భారతదేశ సాంస్కృతిక వారసత్వం పాఠ్యాంశాల్ని క్షుణ్నంగా చదవాలి.

4) ప్రపంచ చరిత్రపై ఎక్కువ దృష్టిపెట్టి సంవత్సరాలు గుర్తుపెట్టుకుంటే మరిన్ని మార్కులు సాధించవచ్చు.

5) పాత ప్రశ్నాపత్రాల్ని పరిశీలించి తరచూ వస్తున్న ప్రశ్నల్ని గుర్తించి వాటిని బాగా చదవాలి.

6) బిట్ బ్యాంక్‌లు పూర్తి చేస్తూ, మ్యాప్ పాయింటింగ్ గుర్తించేటప్పుడు కొన్ని బండగుర్తులు పెట్టుకోవాలి.

**ఉదా: పడవ ఆకారంలో ఉంటే జపాన్**

**భారతదేశానికి కింద ఉండేది శ్రీలంక**

ఈ విధంగా సాధన చేస్తే పరీక్షలో సులభంగా పాసవ్వడమే కాదు 60 శాతం మార్కులు సాధించడానికి అవకాశం ఉంటుంది.